


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 23 ఆగస్టు 2025



# పునర్విభజన మాటేంటి?

## 30న ఉమ్మడి కడప జిల్లాలో మంత్రుల బృందం పర్యటన

ద్విసభ్య బృందంలో నాదెండ్ల మనోహర్, పి.నారాయణ

లిఖితపూర్వకంగా ప్రజాభిప్రాయ సేకరణ

అభ్యంతరాలు, విజ్ఞప్తులు, సలహాల స్వీకరణ




కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాల పునర్విభజన చిక్కుముడులు తేల్చేందుకు మంత్రుల బృందం రంగంలోకి దిగింది. ఈనెల 30న కడపజిల్లాలో పర్యటించనుంది. ఈ బృందంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ ఉంటారు. పునర్విభజన సమస్యలపై ఇటీవల అమరావతిలోని సచివాలయంలో మంత్రుల బృందం భేటీ అయ్యింది. జిల్లాల విభజనకు సంబంధించి ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు తీసుకోవాలని మంత్రుల బృందం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకే ఈ బృందం జిల్లాల బాట పడుతోంది. కడప జిల్లా నుంచి బద్వేల్ నియోజక వర్గం విభజించడం, రాజంపేట జిల్లా ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను ఈ బృందం క్షుణంగా అధ్యయనం చేస్తుంది. లిఖితపూర్వక ప్రజాభిప్రాయ సేకరణ చేయనుంది. ప్రజల నుంచి అభ్యంతరాలు, విజ్ఞప్తులు, సలహాల స్వీకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించనుంది. మిగతా 2పేజీలో

బద్వేల్‌పై అభిప్రాయ సేకరణ?.. ఎవరెవరిని కలుస్తారు..?




### మెరుగైన ప్రజా రవాణపై

# ప్రత్యేక దృష్టి!

కడప నియోజకవర్గ స్థాయి సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ హాజరు

అక్టోబర్ 2వ తేదీ నాటికి టిడ్కో గృహాలు అప్పగించేలా చర్యలు

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : కడప నగరంలో డ్రైనేజీ వ్యవస్థ, రహదారి, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచి ప్రజలకు మరింత సులభతరం చేసేలా ప్రత్యేక చర్యలను చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం సాయంత్రం కడప ఆర్డీవో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కడప నియోజకస్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో సామాజిక, వాణిజ్య పరంగా పేరున్న కడప మున్సిపాలిటీ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లను త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అంతేకాకుండా నగర ప్రధాన ..మిగతా 2వపేజీలో

### స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను

# సత్వరమే పరిష్కరించాలి


2లో

### సమావేశాలు సరే..

# సమన్వయం ఏది..?


5లో

# ఎరువుల కొరత లేదు!



రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్: జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ, కొరత లేదని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో యూరియా లభ్యతపై జాయింట్ కలెక్టర్ అదితీ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మాట్లాడుతూ ..మిగతా 2వపేజీలో

### బ్రహ్మం సాగర్‌ను పరిశీలించిన

# కలెక్టర్, ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ ను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పరిశీలించారు. శుక్రవారం ..మిగతా 2వపేజీలో



# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

5లో

# పునర్విభజన మాటేంటి?

(మొదటి పేజీ తరువాయి)

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 13 ఉమ్మడి జిల్లాలను.. 26 జిల్లాలుగా విభజించారు. ఈ విభజనలో హేతుబద్ధత పాటించలేదన్న విమర్శ ఉంది. ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా జిల్లాల విభజన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇప్పుడు వాటిని సరిచేసే పనిలో కూటమి ప్రభుత్వం పడింది. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. ఆమేరకు జిల్లాల పునర్విభజన పరిశీలనలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఏడుగురు మంత్రులను మూడు బృందాలుగా ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఈనెల 29, 30 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తాయి. అందులో భాగాంగా ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి పొంగూరు నారాయణ పృటించనున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై పూర్తి స్థాయి అధ్యయనం చేస్తారు. సెప్టెంబర్ 15వ తేదీ నాటికి ప్రభుత్వానికి తుది నివేదిక ఇవ్వాలని సీఎం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు చేశారు. దీంతో మంత్రుల కమిటీ వేగం పెంచింది. కాగా ఇప్పటికే కడప జిల్లా నుంచి బద్వేల్ నియోజక వర్గ విభజనను ఆ నియోజక వర్గ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాల మేధావులు సైతం ప్రజలతో గొంతు కలుపుతున్నారు.

**ఎవరెవరిని కలుస్తారు..?**

ఈనెల 30న కడప జిల్లాకు రానున్న మంత్రుల బృందం జిల్లా కేంద్రాల్లోని ప్రజలను కలవనుంది. గతంలో జరిగిన జిల్లాల విభజనపై అభ్యంతరాలు, ఇబ్బందులు, సలహాలను లిఖిత పూర్వకంగా స్వీకరిస్తారు. ప్రజలు, ప్రజా, స్వచ్ఛంద సంఘాలు, రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఇలా ఎవరైనా సరే తమ ప్రతిపాదనను లిఖితపూర్వకంగా అందజేయవచ్చు. వీటిపై అదేరోజు మంత్రుల బృందం ప్రాథమికంగా చర్చిస్తుంది. మెజారిటీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పూర్తిస్థాయి మంత్రుల బృందంలో చర్చించాక ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు.

# స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**సి.టి.ఎన్.ఎస్ ను అప్ డేట్ చేయాలి**

**శక్తి టీముల ఏర్పాటు గురించి వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ**

**జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్**

**బద్వేల్ (బి కోడూర్) మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం బద్వేలు రూరల్ పరిధిలోని బి.కోడూరు పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తూ బాధితులు సమస్యల పరిష్కారానికి శ్రమపడి జిల్లా కేంద్రం వరకూ రాకుండా స్టేషన్‌లోనే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం సి.సి.టి.ఎన్.ఎస్‌ను అప్ డేట్ చేయాలని ఎస్.ఐ వెంకట సురేష్‌ను ఆదేశించారు. శక్తి టీముల ఏర్పాటు గురించి ఎస్.ఐని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞాన్ని విస్తృతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్.ఐ కి సూచించారు. బి.కోడూరు స్టేషన్ పరిధిలో సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. మండల పరిధిలో మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, బి. కోడూరు పి.ఎస్ ఎస్.ఐ పి. వెంకట సురేష్, సిబ్బంది ఉన్నారు.

# మెరుగైన ప్రజా రవాణపై ప్రత్యేక దృష్టి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలను నగర శివార్లలోని ప్రాంతాలను కలుపుతూ కడప నియోజకవర్గ పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచే చర్యలను చేపట్టే ప్రణాళికను రూపొందిస్తామన్నారు. రామాంజనేయపురం సమీపంలోని టిడ్కో గృహ సముదాయాల్లో, అలాగే చలమారెడ్డి పల్లె హౌసింగ్ కాలనీల్లో తాగునీరు, విద్యుత్ అన్ని రకాల మౌలిక సదుపాయాలను అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు లబ్ది చేకూరిన గృహాలను అక్టోబర్ 2వ తేదీ నాటికి అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సంబంధించి.. కేటాయించిన గృహాలకు సంబంధించి రోడ్లు, డ్రైనేజీ, కుళాయిలు, విద్యుత్ ఎలాంటి సదుపాయాలు పెండింగ్ లేకుండా సంబందిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా కాలనీల్లో కమ్యూనిటీ పార్కు, కమర్షియల్ కాంప్లెక్స్, ప్లాంటేషన్ వంటి లవ్లీహుడ్ పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోనే కాకుండా ప్రత్యేకించి.. ఎండోమెంట్, వక్ఫ్, క్రిస్టియన్ మిషనరీ భూములు కానీ అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత సంబందిత శాఖల అధికారుల చేతుల్లోనే ఉందన్నారు. ఎక్కడైనా అలాంటి భూములు ఆక్రమణకు పాల్పడినట్లు తెలిస్తే.. ప్రభుత్వం తరపున కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. మైనార్టీ ఉమెన్స్, గర్ల్స్ స్కిల్ డెవెలప్మెంట్ కోర్సులను అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించి.. మైనార్టీ సంక్షేమ, స్కిల్ డెవేలప్ మెంట్ అధికారులు మెప్మా అధికారులతో కలిసి.. లబ్ధిదారులను గుర్తించాలన్నారు. తద్వారా మైనారిటీ మహిళలకు సుస్థిర నైపుణ్యతతో జీవనోపాధిని కల్పించే అవకాశం ఉందన్నారు.

**నియోజక వర్గంలో 21వేల గృహాలు మంజూరు..**

హౌసింగ్ పథకం ద్వారా... కడప నియోజకవర్గ పరిధిలో దాదాపు 21వేల గృహాలు మంజూరు కాగా.. వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, త్వరితగతిన అన్ని రకాల సదుపాయాలతో.. గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా నియోకవర్గంలో 83,143 లబ్దిదారులు ఉన్నారని.. అన్ని చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులు సరఫరా చేయడం జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున లబ్దిదారులందరికీ సెప్టెంబర్ 15 నుండి స్మార్ట్ కార్డుల పంపిణీ చేపడుతున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా.. అన్ని ఆరోగ్య కేంద్రాలు పటిష్టమైన సేవలు అందిస్తున్నామన్నారు. కడప నియోజకవర్గ పరిధిలో 13 పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇందులో 172 రకాల మందులు, 60 కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కాగా సమీపంలోనే జిల్లా స్థాయి జిజిహెచ్ ఆసుపత్రి ఉండడంతో ఎక్కువగా అటు వెల్లడం జరుగుతోందన్నారు. స్థానికంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లలో కూడా ప్రజలు వైద్య సేవలను అందుకోవాలన్నారు.




**పారదర్శకతతో విధి నిర్వహణ చేయండి :.. ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. విలువలతో కూడిన నాయకత్వం, పారదర్శకతతో కూడిన విధి నిర్వహణ అధికారులను కానీ, నాయకులను కానీ అత్యున్నత స్థాయికి తీసుకువెళుతాయన్నారు. ప్రజారవాణా వ్యవస్థలో భాగంగా కడప పాత బస్టాండులో పార్కింగ్, కొత్త బస్టాండు డిపో ఆవరణలో ఎస్పీడిసిఎల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు 15 సెంట్ల స్థలం అవసరం అవుతుందని, అలాగే.. కడప నగరానికి నూతన 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సదరం కార్యక్రమం ద్వారా.. ఎంపిక చేసే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్ది కోసం జిల్లాలో 200 పైగా, కడప నియోజక వర్గంలో 50 మందికి పైగా 100 శాతం అంగవైకల్యం ఉన్న వారు.. లబ్ది పొందలేకవడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. దీనిపై జిల్లా వైద్యాధికారులు పునఃపరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నగరంలోని చాలా పాఠశాలల్లో తాగునీరు, ఆర్.ఓ. ప్లాంట్లు, వాష్ రూములు, సింటెక్సులు, బెంచీల కొరత ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తూ... నగరంలో కంటే గ్రామాల్లోనే వసతులు మెరుగుగా ఉన్నాయన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలన్నారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ కడప కార్పోరేషన్ ప్రధాన బాధ్యతగా తీసుకుని కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కడప నగరంలో డిప్యూటీ డీఈవో హోదాలో ఒకరిని నియమించేందుకు.. విద్యాశాఖ ద్వారా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం డ్వామా, డిఆర్డీఏ, మెడికల్, ఐసిడిఎస్, విద్యాశాఖ, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్ శాఖ, పరిశుధ్యం, రవాణా, ట్రాఫిక్, పరిశ్రమలు, వాణిజ్యం తదితర అంశాలపై... సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్షించి పలు సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లాస్థాయి, డివిజనల్, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మం సాగర్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా బ్రహ్మం సాగర్ పరిధిలోని ఆయాకట్టు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో రిజర్వాయర్‌లో నీటిమట్టం, స్టోరేజీ కెపాసిటీ, కుడి ఎడమ కాలువల స్థితిగతులపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ అనంతరం కుడి, ఎడమ కాలువల్లో నీటి ప్రవాహం, కాలువల మరమ్మతులు, ఆయకట్టుకు అవసరమైన నీటి లభ్యత.. మొదలైన వివరాలను చర్చించారు. రిజర్వాయర్‌లో నీటి ప్రస్తుత మట్టం, ఇన్ ఫ్లో వివరాలను, రిజర్వాయర్, పిల్ల కాలువల మ్యాప్‌ను పరిశీలించి.. స్టోరేజీ సామర్థ్యం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. పోరుమామిళ్ళ, బద్వేలు ప్రాంతాల్లోని ప్రధాన ఎం.ఐ. ట్యాంకులను పూర్తిగా నింపి ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తున్నామని, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, కాలువల మరమ్మతులు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు వివరించిన ఇరిగేషన్ అధికారులు. వారి వెంట బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, ఇరిగేషన్ ఎస్.ఈ. వెంకటరామయ్య, బద్వేలు డివిజన్ ఈఈ మధుసూదన్ రెడ్డి, డిఈ లు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబ శివారెడ్డి,తెలుగుదేశం మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, పోలిరెడ్డి, మిల్లు శీను, మేకల సుధాకర్, నరసింహా గౌడ్ , ఏఈ నాగేశ్వరరావు లు, బి.మఠం మండల తహసీల్దార్ కార్తీక్, ఎస్సై శివప్రసాద్ ,ఎంపిడిఓ వీర కిషోర్, డిప్యూటీ ఎమ్మార్వో జాన్సన్ తో సహా సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎరువుల కొరత లేదు!

(మొదటి పేజీ తరువాయి)

రైతు లకు ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందు బాటులో ఉంద న్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిమాండ్ ఆధా రంగా ఎరువులు ఆర్ఎస్‌కేల ద్వారా అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ఎస్‌కేలలో 3700 టన్నుల ఎరువులు అందుబాటు లో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలన్నారు. ప్రవేట్ ఎరువుల డీలర్స్ నిబంధనల ప్రకారం మాత్రమే ఎరువులను శ్రీధర్ చెరుకూరి విక్రయించాలని ఆదేశించారు. బల్క్‌స్టాక్ పెట్టుకుని కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. డీలర్స్ రైతుల డిమాండ్ ను ఆసరాగా చేసుకుని అనవసరమైన వేరే ఉత్పత్తులను, పోషకాలను లింక్ చేసి అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొని,వారి లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ ఎరువుల నిలువలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆగస్టు నెలలో 15 రోజులు ముందుగానే కేసి కెనాల్ బెల్ట్‌లో సాగు మొదలైందని రైతులందరికీ అవసరం మేరకు యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని తెలిపారు. రైతుసేవా కేంద్రాలలో, ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో యూరియా అందు బాటులో ఉంటుందని తెలిపారు. అలాగే ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులు ఎమార్పి ధర కంటే రైతులకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రానాయక్, విజిలెన్స్ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మెగా అభిమానుల నడుమ విశ్వంభరుడి జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాత నటుడు తెలుగు చిత్ర సీమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న మెగా స్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు బ్రహ్మంగారిమఠంలోని ఐదు రోడ్ల కూడలి నందు మెగా అభిమానుల కోలాహలం నడుమ బాణాసంచాలు పేలుస్తూ అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా అభిమానులు మాట్లాడుతూ చిత్ర సీమలో స్వ యంకృషితో అంచలంచలుగా ఎదిగి పద్మవిభూషణుడిగా ఎదిగాడన్నారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ అభిమానులు అమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య,పత్తి సురేష్,కొక్కు రవి కోనేటి కోనేటి నాగరాజు, ఆకుల వినోద్, ఆకుల కొండయ్య తిప్పన రాఘవ పసుపులేటి సుధాకర్ పాడి చంద్రబాబు, కటారి రమణ , పైడి కాలువ చంద్ర బాబు, ఎం.రమణ, చిరంజీవి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## నల్సా పథకములపై న్యాయవిజ్ఞాన సదస్సు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరం శంకరాపురం నందు గల ప్రభుత్వ అందుల ఉన్నత పాఠశాల నందు దివ్యాంగులకు, ప్రత్యేక పిల్లలకు గౌరవ నల్సా పథకములపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ యామిని సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు అనేక రకమైన చట్టాలు ఉన్నాయని వాటిలో బాలల హక్కుల పరిరక్షణ చట్టం నిషేధ వివాహ చట్టం బాల్య న్యాయ చట్టం వంటి పిల్లలకు దివ్యాంగులకు, రక్షణ అవసరమైన న్యాయ సేవలు సంస్థల బాధ్యతలు మొదలగు వాటిని వివరించారు. మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు, మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024.. వికలాం భద్రత హక్కు, ఇంట్లో మరియు కుటుంబంతో నివసించే హక్కు, న్యాయం పొందే హక్కు, మానసిక ఆరోగ్యం వద్ద న్యాయ సేవలు స్థాపనలు మనోన్యాయ సంస్థ యొక్క బాధ్యతలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, దృష్టికి తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లి ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ శ్రీ కృష్ణ కిషోర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, వివిధ ప్రభుత్వ అధికారులు, ఎన్జీవోలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల దివ్యాంగులు, దివ్యంగా విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రొబెషనరీ ఎస్.ఐ అనీల్ కుమార్ – భవిష్యత్ పౌరుల చేతుల్లోనే దేశ భవిష్యత్ డాక్టర్ నవీన్

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల పట్ల బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని ప్రొబెషనరీ ఎస్ ఐ అనీల్ కుమార్ పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణం అహోబిలాపురం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మాదక ద్రవ్యాల నివారణ పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ ఐ అనీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో యుక్త వయసులో మధ్యపానం, ధూమ్రపానం లతో పాటు గంజాయి, గుట్కా, పాన్ లాంటి మత్తు బారిన పడుతూ ఉజ్వల భవిష్యత్ కలిగిన యువత క్రమశిక్షణ, విచక్షణ మరచి నేరాలకు పాల్పడుతున్నారని అలాగే బాలికలు, మహిళలు వయసుతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమాలకు బానిస కావడం సైబర్ నేరస్థుల చేతిలో చిక్కుకుని అసాంఘిక కార్యకలాపాలకు, మానవ అక్రమ రవాణాలకు గురి అవుతున్నారని కావున ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక మాధ్యమాల పై పలు సూచనలు అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలు వాడకం మొదట్లో హీరోయిజం తో మొదలు అయి ఆరోగ్యం దెబ్బ



తినడం, కుటుంబ సభ్యులకు భారంగా మారడం, ఆర్థికంగా బలహీనం కావడంతో పాటు సమాజం లో పూర్తి గౌరవాన్ని కోల్పోయి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండవలసిన కొంతమంది యువత చరిత్ర హీనులు గా మిగిలిపోతున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరు ఉన్నత ఆశయాలతో ఉత్తమ పౌరులు గా దేశానికి వెన్నెముక లు తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లేవట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోండి

### పురపాలక అభివృద్ధికి సహకరించండి కమిషనర్ రాముడు

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని అన్ని అనధికార లేఔట్లు, లేవట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొని పులివెందుల పురపాలక అభివృద్ధికి సహకరించాలని గురువారం పురపాలక కార్యాలయం నందు జరిగిన ఎల్‌ఆర్‌ఎస్ అవగాహన సదస్సులో కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పురపాలక సంఘం నందు అనుమతి లేని లేఔట్ లో ప్లాట్లు కొని, భవన నిర్మాణ అనుమతులు, బ్యాంకులోను రాక



ఇబ్బందులు పడుతున్న యజమానులకు ప్రభుత్వం వారు అనధికార లే–అవుట్ల క్రమబద్ధికరణ పథకము ద్వారా అటువంటి ప్లాట్లను లే–అవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని, 2025 జూన్ 30 నాటికి కనీసం ఒక్క ఫ్లాట్ అయిన ఆ లేఔట్‌లో రిజిస్టర్ అయిన యెడల ఆ లేఔట్ క్రమబద్ధీకరణకు అర్హత అవుతుందని, ఈ పథకము లో క్రమబద్ధీకరించుకున్న ప్లాట్లకు 14% ఓపెన్ స్పేస్ చార్జీలలో 50% రాయితీ ఉంటుందని, అపరాధ రుసుము 45 రోజుల్లో చెల్లిస్తే 10% రాయితీ అదే 46 రోజుల నుంచి 90 రోజుల్లో చెల్లిస్తే 5% రాయితీ ఉంటుందని, అంతేకాకుండా ఈ పథకము నందు క్రమబద్ధీకరించుకొని అట్టి లేఔట్లలోని ప్లాట్లకు భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులు మరియు మున్సిపాలిటీ నుండి ఎటువంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడవని మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో నిషిద్ధ జాబితాలోకి ఈ అనధికార లేఔట్లను చేరుస్తారని తెలుపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ సదఅవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకుని పట్టణ పరిధిలోని అన్ని అనధికార లేఔట్లు మరియు లేవట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొని పులివెందుల పురపాలక అభివృద్ధికి సహకరించాలని గురువారం పురపాలక కార్యాలయం నందు జరిగిన ఎల్‌ఆర్‌ఎస్ అవగాహన సదస్సులో కమిషనర్ రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని లేఅవుట్ ఓనర్లు, డెవలపర్లు, ఎల్టిపీలు ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్లను తొలగించడం దుర్మార్గమైన చర్య

### ప్రభుత్వం పునరాలోచించి 1న అందరికీ పెన్షన్లు అందేటట్లు చూడాలి
### వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్

**చెన్నూరు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఏడాది కాలంలోనే దాదాపు నాలుగున్నర లక్షల పెన్షన్లు తీసివేయడం జరిగిందని 15 సంవత్సరాలు నుండి పెన్షన్ తీసుకుంటున్న వారిని కూడా తొలగించడం దారుణమని ఎలాంటి పనులు చేసుకోలేని దివ్యాంగుల పెన్షన్లు తీయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వం దీనిపై పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకొని



వచ్చే సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అర్హులైన అందరికీ పెన్షన్లు అందేటట్లు చూడాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం గడిచిన తరుణంలో రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ కేటగిరీలకు సంబంధించిన పెన్షన్లతోపాటు దివ్యాంగుల పెన్షన్లు కూడా తొలగించడం దారుణమని తల్లి తండ్రి లేక అనాథలుగా పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. ఇలాంటి దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించి దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెన్నూరు మండలంలోని దాదాపు 120 మంది దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల ముందు నాటికి పింఛన్లు 66.34 లక్షలు ఉండగా 2025 ఆగస్టులోకి వచ్చేసరికి ఇచ్చిన పెన్షన్లు కేవలం 62.19 లక్షలు మాత్రమేనని తెలిపారు. 15 సంవత్సరముల నుండి పెన్షన్ తీసుకుంటున్నటువంటి వికలాంగులపై కూడా అనర్హత వేటు వేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. దివ్యాంగులకు గత ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా పెన్షన్లు అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పెన్షనే జీవనాధారంగా భావించే కొంతమంది వృద్ధులు పెన్షన్లు ఆగిపోవడంతో ఆందోళనలకు గురై మరణించిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ఇలా కూటమి ప్రభుత్వం వికలాంగులపై దివ్యాంగులపై కక్ష సాధింపు చర్యలు మానుకుని వారికి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## నేటి నుండి దువ్వూరు నుంచి ప్రొద్దుటూరుకు ఆర్టీసీ బస్సులు

### ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభిస్తారు
### మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి
### దువ్వూరు పట్టణ టిడిపి కన్వీనర్ పాపినేని రాంబాబు

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు మండల మహిళాలకు విన్నపం మేరకు దువ్వూరు నుంచి ప్రొద్దుటూరుకి ఆర్టీసీ బస్సులు ప్రారంభిస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ మండల తెలుగుదేశం కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ కన్వీనర్ పాపినేని రాంబాబులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్, ఆర్టిసి అధికారులు దువ్వూరులో ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. దువ్వూరు టు ప్రొద్దుటూరుకు ఉదయం 8 నుంచి 9 గంటల మధ్యలో ఆర్టీసీ బస్సు కోసం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం ఉదయం 8:00 గంటలకు దువ్వూరు మూడు రోడ్ల కూడలిలో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ బస్సు ప్రారంభోత్సవానికి హాజరు కానన్నారు. కావున దువ్వూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు మరియు ముఖ్యంగా మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలవసిందిగా కోరుచున్నానము అని వారు తెలిపారు.



## పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్, చిరంజీవి జన్మదిన వారోత్స వాలు ముగింపు సందర్భంగా, స్థానిక వికాస్ విహార్ మానసిక వికలాంగుల పాఠశాల నందు కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మెగా సీనియర్ అభిమాని ఓబుల్ రెడ్డి, హాజరై కేక్ కటింగ్ చేశారు. ఆయన మాట్లాడుతూ వారోత్సవాలలో భాగంగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందాని ఆయనన్నారు. ఇటువంటి సేవలు చేస్తున్న మెగా అభిమానులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. చిరంజీవి ఆయారారోగ్యలతో ఉండాలని దేవుడుని ప్రార్థించనన్నారు, ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ మానసికంగా క్షోభపడే వాళ్లు అంటే చిరంజీవికి చాలా అభిమానం అందుకని ఈ కార్యక్రమం ఇక్కడ చేయాలని నిర్ణయించుకున్నాం అన్నారు, చిరంజీవికి ఆ దేవుడు కృప ఎల్లప్పుడూ వాళ్ళమీద వాళ్ళ ఫ్యామిలీ మీద ఉండాలని అభిమానులుగా మేము కోరుకుంటున్నాము అన్నారు, ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రామారావు, షరీఫ్ టైర్స్, మధు చిరు రాయల్, చంద్రధర్, ఇమామ్, సుబ్బరాయుడు, బాబు రావు,చెన్న రవి, రాము, కేశవ శ్రావణ్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య వర్గ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు భక్తి భక్తిశ్రద్ధలతో అభిషేక ఉత్సవం..

## అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించిన ఆర్యవైశ్యులు

## ఆర్యవైశ్య వర్గ సంఘ అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో బెలసీయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు ఆర్యవైశ్య వర్గ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు భక్తి భక్తిశ్రద్ధలతో అభిషేక ఉత్సవ కార్యక్రమాన్ని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి బంగారు ఆభరణాల కొరకై సహకరించిన దాతల స్వహస్తాలతో అమ్మవారికి పాలాభిషేకం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్గ సంఘ అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు, కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు, వర్తక సంఘం ట్రెజరర్ భూపాలం నాగరాజా, వర్తక సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనముగా ఆర్యవైశ్య వర్తక సంఘం ఏర్పడిన తర్వాత ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారు ఆభరణాలు చేయించుట కొరకు సహకరించిన శాశ్వత ఉభయ దాతలు దంపతులతో పూజా కార్యక్రమంలో పాల్గొని వర్తక సంఘం వారు ఏర్పాటు చేసిన వాసవి మాత ఉత్సవ విగ్రహానికి పాలు పోసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ పురోహితులు వేదమంత్రాలు గోత్ర నామాలు పటిస్తూ వారి కుటుంబ సభ్యులు అష్ట ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు . అభిషేక కార్యక్రమం అనంతరం ప్రత్యేకముగా అది పెంచిన పుష్పాలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని అలంకరించి దాతల సహకారంతో చేయించిన బంగారు నగలను అమ్మవారికి అలంకరించి భక్తులందరికీ ఆలయ పురోహితులు దర్శన భాగ్యం కలిగించారు. అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ఉభయ దాతలకు భక్తులకు ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్ధక సంఘం ఉపాధ్యక్షులు చలపాటి రవికుమార్ దర్శి సుబ్బ రాజా, యాదళ్ళ కృష్ణమూర్తి , బెస్త వేముల సునీల్ గోనగుంట్ల చంద్రమోహన్ దర్శి సుబ్రహ్మణ్యం, బచ్చు సుధాకర్, చెవుల కృష్ణమూర్తి జూటూరు రవి కండక్టర్ రమణ కొండపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేము ఉండగా ఎవరు అనాథలు కాదు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మేము ఉండగా ఎవరు అనాథలు కాదు అని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణరావు అన్నారు. ప్రొద్దుటూరులోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నందు 70 సంవత్సరములు గల బొలిశెట్టి సుబ్బరాయుడు అనే వృద్ధుడు వృద్ధాశ్రమంలో మరణించగా అతనికి ఎవరూ లేకపోవడంతో ఆశ్రమం వ్యవస్థాపకులు సుబ్బరాయుడు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి హిందూ స్మశాన వాటిక నందు హిందూ సాంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కరణలు నిర్వహించడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణరావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ముని, నరేంద్ర, కృపాగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, మైఖేల్ మరియు తదితరులు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 82972 53484, 9182244150 సంప్రదించ వలసిందిగా కోరారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తానని సర్వేయర్ మోసం : రూ లక్షల్లో స్వాహా

## కలెక్టర్, ఎస్పీకి బాధితుల ఫిర్యాదు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల రెవిన్యూ డివిజనల్ కార్యాలయం లో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న హేమలత అనే ప్రభుత్వ ఉద్యోగి, కొంతమంది వ్యక్తుల దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మమ్మల్ని బెదిరిస్తూ మాపై అన్యాయంగా కేసులు పెడుతోందని ఇస్లాపురంకు చెందిన ఉస్మాన్ భాష, భాకరాపురం చెందిన సుగుణమ్మ లు వాపోయారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ తమ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని హేమలత చెప్పడంతో లక్షల రూపాయలు డబ్బులు ఆమెకు ఇచ్చామని, అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తారని రియాజ్ కు మూడున్నర లక్ష రూపాయలు, మహేశ్వర్ రెడ్డికి ఆరున్నర లక్షలు డబ్బులు హేమలత చేతికి చెల్లించమని వారు అన్నారు. తమ పిల్లలు చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాలు రాక ఖాళీగా ఉన్నారనే ఉద్దేశంతో, ప్రస్తుతం ఉద్యోగాలు కూడా సరిగ్గా రావడంలేదని భావించి ఉద్యోగం వస్తుందనే ఆశతో డబ్బులు హేమలతకు చెల్లించాం అని వారు వాపోయారు . కొంతకాలం తర్వాత పెద్ద మనుషులను పోలీస్ స్టేషన్ను ఆశ్రయించగా హేమలత ఆరు మాసాలకు డబ్బులు చెల్లిస్తానని బాండ్‌పై వ్రాయించడం జరిగిందని బాండ్ కాల పరిమితి అయిపోయిన తర్వాత అడుగుతుంటే ఇప్పుడు హేమలత ఏమాత్రం పొంతన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. తన అధికారాన్ని అడ్డు పెట్టుకొని అధికారం చెలాయిస్తూ తిరిగి మా పైనే కేసులు పెడుతూ తమనే బెదిరిస్తోందని వారు ఆరోపించారు. గతంలో కూడా కలెక్టరుకు, ఎస్పీకి పులివెందుల పోలీస్ స్టేషన్లో ప్రియాది కూడా చేయడం జరిగిందన్నారు. దయచేసి అధికారులు మా సమస్యను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు. తమకు సర్వేయర్ హేమలత వద్ద నుంచి డబ్బులు తీసుకున్న వ్యక్తుల నుంచి ప్రాణహాని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమైనాప్పటికీ అధికారులు పాత్రికేయ మిత్రులు మాకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# అంబకపల్లె గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని అంబకపల్లె గ్రామంలో శుక్రవారం శ్రీ గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలకు ఆ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబకపల్లె గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గడచిన రెండేళ్లుగా ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఉదయం నుంచి గంగమ్మకు ప్రత్యేక పూజాలు కుంకుమార్చన, అభిషేకంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించనున్నారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం ఆ గ్రామం నుండి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో తాళాల భజనలతో భక్తి గీతాలు పాడారు. అనంతరం భక్తులకు భోజ నాలు భారీగా ఏర్పాటు చేశారు, ఇప్పటికే అంబకపల్లె ఆధ్యాత్మిక శోభ ను సంతరించుకుంది. ఈ వేడుకలను పురష్కరించుకుని బంధువులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబీకుల రాకతో గ్రామం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యూత్ చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూమి పునరుద్ధరణ



**కడప రూరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని 24వ డివిజన్‌లో 300 ఏళ్ల నాటి అబూ హురైరా మస్జీదు వక్ఫ్ భూమి (సర్వే నంబర్ 267) మొత్తం 1.68 ఎకరాలు ఉండగా, కాలక్రమంలో పెద్ద భవనాల ఆక్రమణకు గురై, కేవలం 44 సెంట్లు మాత్రమే మిగిలింది. ఆ స్థలం కూడా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడంతోమసీదు కమిటీ సభ్యులు గత 20 ఏళ్లుగా పలుమార్లు అధికారులను, పాలకులను సంప్రదించినా పరిష్కారం కాకపోవడంతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిని శుక్రవారం సంప్రదించి వాస్తవాలు తెలియజేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారుల ద్వారా భూమి రికార్డులను పరిశీలించి, అది వక్ఫ్ ఆస్తి అని నిర్ధారించారు. అనంతరం ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేసి, మసీదు ఆవరణంలో ఆ 44 సెంట్ల భూమిని కమిటీకి అధికారికంగా స్వాధీనం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి గారు, మాధవి గారు మాట్లాడుతూ %–% "ప్రజల సమస్యల పరిష్కారం కోసం మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. కడప ప్రజల కోసం ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే పరిష్కారం చూపించటం మా ధ్యేయమని. ప్రతి ఒక్కరి న్యాయం కోసం కృషి చేస్తాం. మసీదు భూమిని పరిశుభ్రంగా ఉంచి, పచ్చదనం పెంపొందించేలా చెట్లు నాటాలని మసీదు కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ ఇన్‌చార్జ్ అశోక్ రెడ్డి, భూతి ఇన్‌చార్జ్ షారుక్, అబూ హురైరా మస్జీదు కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గాదేవి సన్నిధిలో తమలపాకుల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు..!



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణములో వెలిసియున్న శ్రీ దుర్గాదేవి ఆలయ సన్నిధిలో శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవికి అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన శ్రావణమాసం శుక్రవారం సందర్భముగా శుక్రవారం శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేకముగా తెప్పించిన తమలపాకులతో అమ్మవారిని ఎంతో సుందరీకరణగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయ అర్చకులు సూర్యోదయపురం నుంచి అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆలయ సన్నిధిలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ మంత్రాచారాల నడుమ మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని తమ తమ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా కలిగి ఉండాలని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి కార్యక్రమాల అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి నామ గోత్రాలతో అర్చనలు పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారికి తీర్థప్రసాదాలు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# 1098 సేవల గురించి విద్యార్థులకు అవగాహన



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు 1098 నెంబర్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ, ఎలాంటి పరిస్థితుల్లో ఈ హెల్ప్‌లైన్‌కి కాల్ చేయాలని వివరించారు. చిన్నారులు ఎదుర్కొనే అత్యవసర సమస్యల పరిష్కారంలో ఈ నెంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, మహిళా పోలీసు గురు ప్రవీణ, అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ, శ్రీదేవి, వనజలక్ష్మి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం హాస్పిటల్ కు వచ్చిన రోగులతో ఆప్యాయతగ పలుకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి అవుట్ పోస్ట్, డయాలసిస్ సెంటర్, పోస్టుమార్టం ఏర్పాటుకు స్థలం పరిశీలించి ఆస్పత్రి మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు దాక్టర్లను నివేదిక కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు చాలా బాగుందని దని ఎమ్మెల్యే ప్రసంశించారు. ఆస్పత్రిలో ఎక్రేమిషన్ కంప్యూటర్లు, రక్త పరీక్ష లేపనను పరిశీలించారు.ఎమ్మెల్యేతో పాటు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ.పీ రవీంద్ర, మిల్లుశీను, చాపాడు టీడీపీ మండల అధ్యక్షులు పల్లవోలు సుధాకర్ రెడ్డి, తుపాకుల రమణ, బండి అమర్నాథ్ ,రేనాటి తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణన అందరి బాధ్యత



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి జడ్పీ హైస్కూల్ నందు శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణన అందరి బాధ్యత గా తీసుకుశుక్రవారం0 ఐసిడిఎస్ సూపర్వైజర్ మాబున్ని పేర్కొన్నారు. 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18సంవత్సరాల లోపు పిల్లలు ఎవరైనా ప్రమాదం లో ఉన్న అత్యాచారం, వేదనకు గురైన పిల్లలు బాలకార్మికులు గురించి 1098, నెంబర్ కి సమాచారం ఇచ్చి వారి హక్కులు కాపాడేందుకు కృషి చేయాలి అని కోరడమైనది ముఖ్యం గా గ్రామాలలో బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలి అని, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ పై విస్తృతం గా ప్రచారం కల్పించాలని కోరడమైనది ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సంరక్షణ కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు

## నేడు కొండ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల కదిరి రోడ్డులో స్వయంభుగా వెలసిన శ్రీ కొండ అభయ ఆంజనేయస్వామి కి నేడు శ్రావణ మాస ఐదవ శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్లు హిందూ జేఏసీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సభ్యులు మాట్లాడుతూ ఈ శ్రావణ మాసంలో రాత్రికి రాత్రి కొలువైన కొండ అభయ ఆంజనేయస్వామి ఎంతో మహిమగల ఆంజనేయ స్వామి అని, ఈ స్వామి కొలువై నప్పటి నుండి చుట్టుపక్కల గ్రామస్తుల ప్రజలు పట్టణ ప్రజలు వెళ్లి పూజలు నిర్వహించడం జరుగుతుందని, శ్రావణ ఐదవ శనివారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# సమావేశాలు సరే.. సమన్వయం ఏది..?

### వినాయక విగ్రహాల తరలింపుపై పోలీసు శాఖ దృష్టి కరువు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఈనెల 27 నుంచి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి, కడప జిల్లాలో మండపాలకు తరలిస్తున్న వినాయకుడికే తిప్పలు తప్పడం లేదు, మండపాలకు ప్రతిమలను చేర్చడంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి, ఏర్పాట్లు నిధులు, మంజూరు, భద్రతా చర్యలు మండపాల ఏర్పాటుకు అనుమతులు, శాంతి సంఘం సభ్యులతో సమావేశాలు, అన్ని విభాగాల అధికారులతో చర్చలు,, అంతరాయం లేకుండా ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం అధికారులు ప్రణాళికలు రూపొందిస్తారు, వాటి తయారీ కేంద్రాల నుంచి మండపాలకు భారీ గణనాథులను చేర్చే విషయంపై కడప జిల్లా అధికారులు ఎక్కడ చర్చించరు, ఇదే అసలు సమస్యకు మూలంగా మారుతుంది, ఎన్నో ప్రమాదాలు ప్రాణ నష్టాలకు ఆజ్యం పోస్తుంది,

**మండపాలకు గణపతిని చేర్చడం సవాలే**

మండపాల నిర్వాహకులు తయారీ యూనిట్లు నుంచి వయ్య ప్రయాసాలు పడి మండపాలకు ఏకదంతుడిని తలలించడంలో ఎదుర్కొంటున్న సవాళ్ల ఇబ్బందులను అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి, వరుస ఘటనలు తరువాత విగ్రహాలను తరలించేందుకు అనుమతి తీసుకున్నారా అన్న ప్రశ్న తెరపైకి వస్తుంది, మండపం ఉండేది ఒక పోలీస్ స్టేషన్ పరిధి, ఇక దారి మధ్యలో ఇతర పోలీసు స్టేషనులు వేరే పరిధిలో వస్తాయి, నిర్వాహకులు ఎవరి నుంచి అనుమతి తీసుకోవాలనేదే అంతుచిక్కని ప్రశ్న గా మారింది, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు విగ్రహాలను తరలించే సమయంలో తమకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు, ఏ విద్యుత్ డివిజన్ పరిధిలో ఫిర్యాదు చేయాలో నిర్వాహకులకు తెలియడం లేదు, విగ్రహం తెస్తున్నామని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే పెద్ద వ్యవహారం కాదులే అన్నట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతు న్నారు, విగ్రహం ఎత్తు ? ఎంత ఎక్కడ నుంచి తరలిస్తున్నారు? ఎప్పుడు ముహూర్తం ఖరారు అయింది వాహనాలు ఏవి వాడుతున్నారు మార్గా లలో కరెంటు తీగలు అడ్డంకులు ఉన్నాయా? విగ్రహం తీసుకెళ్లే మార్గంలో సున్నిత ప్రాంతాలు ఉన్నాయా? మండపాల్లో ప్రతిష్టించ చేందుకు క్రేన్లు ఉన్నాయా,,? ఆ మార్గంలో ట్రాఫిక్ నిలపాల అన్న అంశాలను పూర్తిగా పోలీసు శాఖ గాలికి వదిలేసారని నగరవాసులు పలువురు వాపోతున్నారు,



**స్వీయ రక్షణ చర్యలు**

జిల్లా అధికార యంత్రాంగం నుంచి విగ్రహాల తరలింపునకు తోడ్పాటు లేకపోవడంతో నిర్వాహకులు స్వీయ రక్షణ చర్యలతో ముందుకు సాగుతు న్నారు, ట్రాఫిక్ కు అంతరాయం కలగకూడదని భావించి తయారీదారు కేంద్రం నుండి రాత్రి సమయాలలోనే మండపాలకు వినాయక విగ్రహాలను చేరుస్తున్నారు, సొంతంగా పొడవాటి బొంగు కర్రలను ఏర్పాటు చేసుకొని అడ్డుగా ఉన్న తీగలను వేరు చేస్తూ విగ్రహాలను తీసుకొస్తున్నారు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా దృష్టి సాధించాలని కడప జిల్లా ప్రజలు కోరుతున్నారు,

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

### వైద్యాధికారి. డాక్టర్ కరిష్మా

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టేకూరుపేట పరిధిలో జరుగుతున్న కార్యక్రమాన్ని, ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని టి. నరసింహారెడ్డి పరిశీలించి వైద్య సిబ్బందికి, ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.లార్వా %ం% ఫీవర్ సర్వే, నిర్వహించడం తదుపరి ప్రజలకు దోమల ద్వారా వచ్చు జ్వరాల గురించి, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం ప్రజలను ఉద్దేశించి సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు దోమ కాటుకు గురికాకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని తెలిపారు.తదుపరి దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ,దోమల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలియజేశారు. ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే పాటిస్తే, దోమలనువాటిగ్రుడ్లు,లార్వా, ప్యూపా దశలోనే చంపి వేయగలుగుతామని ప్రజలకు తెలియచేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ కరిష్మా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వర్షాకాల సీజన్ లో దోమలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయని,ప్రజలు ఎవ్వరు దోమకాటుకు గురి కాకుండా చూసుకోవాలని అలాగే ఎటువంటి జ్వరం వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టేకూరుపేట కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలన్నారు.హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మరియూ మందులు ప్రభుత్వం ఉచితముగా అందిస్తుందని, అలాగే ఉచితంగా అందించే సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని తెలిపారు. పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, సాధు వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టీచర్లు పాఠాలు చెప్పాలా? లేక బోధనేతర పనులు చేయాలా?

### -ఎస్ టి యు జిల్లా నాయకులు శేఖర్ బాబు,సత్యనారాయణ

**కలసపాడు మేజర్‌న్యూస్ :** విద్యాశాఖ ప్రవేశపెడుతున్న రకరకాల బోధనేతర కార్యక్రమాలు బోధనకు తీవ్ర అడ్డంకిగా మారాయని ఎస్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలల యందలి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను ఎస్టీయూలో సభ్యులుగా చేర్పించడం జరిగినది. ఈ సందర్భంగా శేఖర్ బాబు, సత్యనారాయణ మాట్లాడుతూ రకరకాల యాప్ లు, ఆన్లైన్ పనులు, శిక్షణ తరగతులు, తదితర బోధనేతర పనులతో ఉపాధ్యాయులు మతమతమవుతుంటే ఇది చాలదన్నట్లుగా ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా మూల్యాంకన పుస్తకాల పేరుతో మరో గుదిబండను ఉపాధ్యాయుల మెడకు చుట్టడంతో పిల్లలకు పాఠాలు చెప్పలేక,మూల్యాంకన పుస్తకాలు రాయలేక పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై స్పందించి పాత పద్ధతిలోనే మూల్యాంకన జరిగేటట్లు చూడాలన్నారు. మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి. ప్రసాద్ లు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి పదిహేను నెలలు కావస్తున్నప్పటికీ డి ఏ లు,పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు,ఐ ఆర్ ప్రకటన,పెండింగ్ బకాయిలు,పదవీ విరమణ ప్రయోజనాల పై దృష్టి సారించకపోవడం సరికాదన్నారు. వెంటనే పన్నెండవ పి.ఆర్.సిని ఏర్పాటు చేసి ముప్పై శాతం ఐ.ఆర్ ను ప్రకటించాలన్నారు.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏల లో కనీసం రెండు డి ఏ ల అయినా వెంటనే ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వ మెమో కు అనుగుణంగా 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింప చేయడంతో పాటు సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలన్నారు.అదేవిధంగా ఇటీవల జరిగిన బదిలీలలో బదిలీ కాబడి రిలీవర్ లేని కారణంగా అదే పాఠశాలలో పనిచేయుచున్న వారిని రిలీవ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు శివారెడ్డి,బాలరాజు నాయక్, బేబీ సరోజ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల పై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేకపోవడం దురదృష్టకరం

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి - పంచాయతీలో పారిశుధ్యం అధ్వానం - ఏదైనా మాట్లాడితే ఎమ్మెల్యే రాజీనామా చేయాలంటారు? - అభివృద్ధి చేయాలని ఉందా లేదా అంటూ సూటి ప్రశ్న - అర్హులైన వికలాంగులకు పెన్షన్ తొలగింపు అన్యాయం**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గత కొన్ని నెలలుగా స్థానిక పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, దీనిపై అధికార టిడిపి నాయకులకు ఓట్లపై ఉన్న శ్రద్ధ, అభివృద్ధిపై లేకపోవడం చాలా దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కుళాయమ్మ ని కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలకు పోలింగ్ బూత్ లపై ఉన్న శ్రద్ధ, నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీ మీద లేకపోవడం సిగ్గుచేటన్నారు. పారిశుధ్య సమస్యలను పట్టించుకునే నాథుడే లేరంటూ మండిపడ్డారు. తమ మాటల్లో బూతులు మాట్లాడుకుంటారని, బూత్ లలో ఓట్లు గుద్దుకుంటారని, కానీ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారం కోసం ఒక్కరూ కూడా పట్టించుకోనే పాపాన పోలేదన్నారు. వేంపల్లె ప్రజలు, ప్రజానీకం కాదా! అంటూ ప్రశ్నించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడం మీకు ఇష్టం లేదా? అని నిలదీశారు. ఒక వేళ ఉప ఎన్నికలు వస్తేనే పట్టించుకుంటారా! అభివృద్ధి కోసం ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులతో రిక్వెస్ట్ చేసి రాజీనామా చేయిస్తామని ప్రశ్నల వర్షం కురిపించారు. పులివెందుల ఉప ఎన్నికల్లో ఓట్లకు ఖర్చు పెట్టిన వాటితో నియోజకవర్గంలోని మూడు మండలాల పంచాయతీల్లో అభివృద్ధి చేయవచ్చన్నారు. పులివెందుల టిడిపి నేతలు తమ అధినేతతో కలిసినప్పుడు అభివృద్ధి కోసం నిధులు తెచ్చారా! అన్నారు. మీకు అభివృద్ధి చేయాలని ఉందా లేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఏదైనా మాట్లాడితే పులివెందుల ఎమ్మెల్యే రాజీనామా చేయాలంటారని, రాజీనామా చేస్తే ఉప ఎన్నికలు



వస్తాదే తప్ప అభివృద్ధి జరుగుతుందా అని అన్నారు. అలాగే పుట్టుకతో వికాలంగులై, అన్ని అర్హత కలిగిన వారికి పెన్షన్ తొలగించడం అన్యాయమని, వీరి జీవనానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. ఈ విషయాలపై ఎంపిడిఓ ని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేంపల్లె అభివృద్ధి కోసం దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు రామాంజనేయరెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రాఘవయ్య, వేమయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఆర్థిక నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి గ్రామ సర్పంచ్ రాయపరెడ్డి లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో తోట్లపల్లి గ్రామ సచివాలయం దగ్గర సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా తోట్లపల్లి గ్రామ సర్పంచ్ రాయపరెడ్డి లక్ష్మీదేవి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు, అలాగే సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ ఆఫీసర్ సుధాకర్ గారు మాట్లాడుతూ డిపాజిటర్లకు అవగాహన లేకపోవడంతో కోట్ల రూపాయలు డిపాజిటర్లు వదిలేసారని ఆయన తెలిపారు, గ్రామ ప్రజలందరూ బ్యాంకు లావాదేవీల పైన అవగాహన పెంపొందించుకొని వాటి సేవలను సద్వినియోగం చేసుకొని , జీవితంలో స్థిరపడాలని కోరారు, బ్యాంకులు తక్కువ ప్రీమియంతో అందిస్తున్న పలు రకాల ఇన్సూరెన్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, , హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్స్ కు గురైన వారికి 1930 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంది అన్నారు, ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించే పోస్టర్స్ పాంప్లెట్స్ ను విడుదల చేశారు ,రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై తమ పాటల ద్వారా ప్రజలకు చక్కటి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె ఉదయ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించడం అన్యాయం

**రాష్ట్రవ్యాప్తంగా 1లక్ష 8,000 పింఛన్లు తొలగించడం సమంజసమేనా?**
**మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు తీరని అన్యాయం చేయడం సమంజసమేనా అని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. 30 సంవత్సరాల నుంచి తీసుకుంటున్న పెన్షన్లను కూటమి ప్రభుత్వం రి వెరిఫికేషన్ ప్రక్రియను మొదలు పెట్టింది. రీ వెరిఫికేషన్ లో అనర్హుల పెన్షన్లు తొలగించాలి, కానీ అర్హత కలిగిన దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం ఎంతవరకు సమంజసం ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ నెల 10వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారని ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 1లక్ష 8000మంది పింఛన్లు తొలగించారని పేర్కొన్నారు. ఎంతోమంది అనర్హులు సైతం అర్హులుగా ధ్రువీకరించి నోటీసులు అందజేశారన్నారు. మరి కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగిందని,దీని వలన సెప్టెంబర్ నుంచి వీరికి ఇచ్చే పెన్షన్ తొలగించడం జరుగుతుందని డాక్టర్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒకరికి పింఛన్లు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత పింఛన్లు తొలగించడం తీవ్ర అన్యా య మని ఆయన తెలిపారు. రీ వెరిఫికేషన్‌ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యతని ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.పి స్వర్ణలత అన్నారు. శుక్రవారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు లైంగిక వేధింపులకు, మత్తు పదార్థాలకు, ప్రమాదంలో ఉన్న, అనాధ పిల్లలుగా ఎవరైనా గుర్తించిన వెంటనే 1098 హెల్ప్ లైన్ కి సమాచారాన్ని అందించాలని, వీరి హక్కులను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 1098 చైల్డ్ హెల్ప్ లైన్ పై విస్తృత




అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్రమ్మ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహనా కార్యక్రమం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** బాలలకు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు కాల్ చేయాలని సీడిపిఓ శాంతమ్మ అన్నారు.కడప ప్రాజెక్ట్ డైరెక్టర్,మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండపేట ప్రభుత్వ పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ శాంతమ్మ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ పై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని బిక్షాటన చేసే పిల్లలు కనిపించినా,బాల్య వివాహంలు జరిగినా 1098కి సమాచారం ఇవ్వాలని, 1098కి ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయాని తెలిపారు.పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని తెలిపారు.18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారని,18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు అనేక రకాల సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్నటువంటి సేవలను వివరించడంతోపాటు సమాజంలో జరుగుతున్నటువంటి ప్రతి విషయాలపైన అవగాహన పెంపొందించుకోవాలని అనాలోచిత తొందరపాటు నిర్ణయాలతో చక్కటి భవిష్యత్తును కోల్పోకూడదని, మంచి చెడులను గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన వారు అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము సిబ్బంది లక్ష్మి ప్రసన్న వార్డ్ మహిళా పోలీసులు, సూపర్‌వైజర్లు గురమ్మ,నాగరత్న,అధ్యాపకులు,ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# ఎంబీఏ విద్యార్థి మృతి చెందడం బాధాకరం

**కుటుంబ సభ్యులకు పరామర్శ - ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలంలోని బాలరాజుపల్లె సమీపంలో చెయ్యేరు నదిలో ఎంబీఏ చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు ఈతకు వెళ్లారు. దురదృష్టవశాత్తూ ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషాద ఘటన కలత వేసింది. ఇందులో కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం సీనప్పబావి వీధికి చెందిన చెన్నయ్య కుమారుడు పీణరోతు కేశవ ప్రాణాలు కోల్పోయారు.ఈ విషాద ఘటన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, కేశవ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ, ఈ విషాద సమయంలో మేము మీ కుటుంబానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ విభాగాల నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాళ్లపల్లి నరసింహులు, చాపాటి సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 24,25న బ్రహ్మ కుమారీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర- కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్ - ఛార్జ్ సీనియర్ రాజయోగిని బి.కె. గీత దీది ఆధ్వర్యంలో కడప ఓం శాంతి నగర్ సేవా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. బ్రహ్మకుమారీస్ వారు రక్త దాన శిబిరం ఆగస్టు 24, 25 (ఆదివారం, సోమవారం) ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఏర్పాటుచేశారు.రక్తదానం చేసిన వారికి ప్రభుత్వం నుండి సర్టిఫికెట్ అందజేస్తారు.దేశ వ్యాప్తంగా బ్రహ్మ కుమారీలు అతి పెద్ద విశేష రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహి స్తున్నారు. రక్తదానం చేసి, విలువైన ప్రాణాలను కాపాడటం మనందరి బాధ్యత అని వారు తెలిపారు.రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొనాలని బ్రహ్మ కుమారీలు కోరారు

## వినాయక విగ్రహాల తయారీకి పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించండి

### పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వినాయక విగ్రహ నమూనాలను మట్టితో లేక పర్యావరణమునకు అనుకూలంగా గల పదార్థములతో తయారు చేయవలసినదిగా మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. శుక్రవారం కమిషనర్ పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు వినాయక చవితి విగ్రహాల తయారీకి మరియు నిమజ్జనం మనకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేయకూడదని, విగ్రహ నమూ నాలను మట్టితో చేసిన ప్రతిమలను సహజ సిద్ధమైన రంగులతో చేసిన విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి రంగం కలిగిస్తూ విగ్రహాల తయారీకి ఉపక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకున్న బడినని తెలియజేశారు.

## బద్వేల్ మండల పరిధిలోని కోటవీధి ఎత్తురాజు పల్లి గ్రామంలో ఫ్రైడ్ డ్రైడే పై అవగాహన కార్యక్రమం

### దోమ ఘాటు వల్ల ఆరోగ్యవంతుడైన వ్యాధుల బారిన పడతారు - డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** దోమ ఘాటు వల్ల ఆరోగ్యవంతుడైన వ్యాధుల బారిన పడతారు అనిడిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య తెలిపారు. బద్వేల్ మండల పరిధిలోని కోటవీధి ఎ త్తురాజు పల్లి గ్రామంలో ఫ్రైడ్ డ్రైడే పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరిజనార్ధన రావు, శ్రీరాములయ్య వెంకటసుబ్బయ్య ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రతి శుక్రవారం డ్రైడే గా తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించి ఇంటిలోని ఉపయోగించినటువంటి రిఫ్రిజిరేటర్,కూలర్లు,పాత టైర్లు కొబ్బరి బోండాలు పాత రోళ్ళ, మొదలగు వాటిని పరిశీలించి వర్షాకాలంలో వర్షాలు తీవ్రంగా పడుతున్న సందర్భంగా పై తెలిపిన వస్తువుల్లో నీటి నిల్వ ఉండటం వలన దోమ గుడ్డు పెట్టి లార్వా అభివృద్ధి చెంది పెద్ద దోమగా అభివృద్ధి చెంది ఇన్ఫెక్టెడ్ మనుషుల యొక్క రక్తాన్ని ఆడ దోమలు పిలిచి ఆరోగ్యవంతమైన మనసులను దోమ కుట్టినప్పుడు మలేరియా, డెంగు, చికెన్ గున్యా,,మెదడువాపు,బోధకాలు వ్యాధులు వచ్చునని పేర్కొనడమైనది. కావున మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజన్లో వచ్చు అంటువ్యాధులైన డయేరియా మరియు అతిసారం దోమల ద్వారాఅంటు వ్యాధులను నివారించు కోవలసిన ఆవశ్యకత ఎంతైనదని పేర్కొనడమైనది అదేవిధంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ మాతృ సంరక్షణ శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీలు కు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి వ్యాధి నివారణలో ఉన్నటువంటి క్షయ వ్యాధి పోలియో మరియు గోరింత దగ్గు ధనుర్వా తము మొదలుకు వ్యాధులను నివారిం చవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది. అనంతము పరిసరాలను పరిశీలించి మదీనా స్వీట్స్ స్టాల్ తయారు చేయటువంటి వంట సామాగ్రులను తయారు చేసిన స్వీట్ ను పరిశీలించి, తగిన సలహాలు సూచనలు జాగ్రత్తలు గ్రామస్తులకు వివరిం చడమైనది.



## క్యాన్సర్‌పై అధ్యయనం

### జెఎన్టీయూనుంచి డాక్టరేట్ - గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ప్రశంస



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ పై పలు పరిశోధనలు అధ్యయనాల పై అనంతపురం జవహర్ లాల్ నెహ్రూసాం కేతికవిశ్వ విద్యాలయం (జెఎన్టీయూ) నుంచి గోపిరెడ్డి శ్రీని వాసులు రెడ్డి డాక్టరేట్ పొందారు ఈయన రాజుపాళెం మండలం టంగు టూరు గ్రామానికి చెందినవారు ఫ్యూజ్డ్ ఫైరాజోలోపిరిడిన్స్ పిరిమిడిన్స్ఇమిడాజో పిరి డిన్స్ డిరివేటివ్స్ క్యాన్సర్ వ్యతిరేక ఏజెంట్లుగా రూపొందించడం సంశ్లేషణ మూల్యాంకనం మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈయనకు డాక్టరేట్ ప్రధానం చేశారు ఈ డిగ్రీని జెఎన్టీయూ విశ్వవిద్యాలయానికి చెందిన మూల్యాంకన డైరెక్టర్ ప్రొఫెసర్ వి నాగప్రసాద్ నాయుడు అధికారికంగా ప్రకటించారు ఈ పరిశోధన ప్రొఫెసర్ కెబి చంద్రశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించారు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి డాక్టరేట్ ప్రధానం పై పలువురు ప్రశంసలు కురిపించారు ఈయన ప్రస్తుతం హైదరాబాదులో ఆరా జెన్ లైఫ్ సైన్సెస్ (మునుపటి పేరు జీవీకే బయో సైన్సెస్) సంస్థలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు ఈ పరిశోధన ఆధారంగా వైలి స్ప్రింగర్, టేలర్ ఫ్రాన్సిస్, ఇండియన్ జర్నల్ ఆఫ్ కెమిస్ట్రీ వంటి అంతర్జాతీయ జాతీయ ఖ్యాతిగల జర్నల్స్ ప్రచురించబడ్డాయి తన బాల్యమిత్రుడు డాక్టరేట్ పొందినందుకు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు

## ఉచిత కంటి చికిత్స శిబిరానికి విశేష స్పందన

### ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని భాకరాపురం జయమ్మ కాలనీలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో కంభం తిరుపాల్ రెడ్డి, ధర్మపత్ని రామలక్ష్మ ఇలా జ్ఞాపకార్థం కంభం తిరుపాల్రెడ్డి కుటుంబ సభ్యులు, శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పోర చికిత్స శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, తులసమ్మ హాస్పిటల్ చిన్నపిల్లల డాక్టర్ రవీంద్రారెడ్డి, రవి శంకర్ లు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి శుక్లాం ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలు, మందులు, కాటన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి చికిత్స చేసిన రెండు గంటలలోనే ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కంటి ఆపరేషన్కు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అక్కడికి వచ్చిన వారికి ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కంటి చికిత్సకు వచ్చేవారు ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ఈ కంటి పరీక్షలు 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఈ చక్కటి సదవకాశాన్ని పులివెందుల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విశ్వ ప్రగతి చిట్స్‌లో చిరంజీవి జన్మదిన వేడుకలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కొణిదెల శివశంకర వరప్రసాద్ ( చిరంజీవి) 70వ జన్మదినోత్సవం పురస్కరించుకొని విశ్వప్రగతి చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్, జనసేన నాయకులు తుంగా రమణయ్య కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ చేసి, చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరంజీవి భారతీయ చిత్ర పరిశ్రమకు లభించిన ఆణిముత్యం అన్నారు. సినిమాల్లోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి నిజ జీవితంలో కూడా మెగాస్టార్ అయ్యారని తెలిపారు. రక్తదాన సేవా కార్యక్రమం, నేత్రదానం, కోవిడ్ లో ఊపిరాడక ఎంతోమంది ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న సందర్భంలో ఆక్సిజన్ అందించి ఎందరో ప్రాణాలు కాపాడారని గుర్తు చేశారు. సమాజం కోసం రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు అంకితభావంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి చిరంజీవి నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజల హృదయాలో జీవించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే మా నాయకుడు జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర దశా దిశా మార్చేరకంగా ముందుకు సాగుతున్నారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని తాము కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసేవ కార్యక్రమాలలో జనసేన పార్టీ అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,చిరంజీవి అభిమానులు, బోనం సిలాస్, బండి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## వై.వీ.యూ. సందర్శనలో శిల్ప పరిశోధకురాలు

### పరిశోధన నిమిత్తం సందర్శించినకే షర్మిలారెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** డిప్యూటీ కమాండెంట్ 168బి సీఆర్పీఎఫ్ బీజాపూర్ చత్తీస్గడ్ రాష్ట్రాల ఆలయ ఐకోనోగ్రఫీ(సంప్రదాయ శిల్పాల) పరిశోధకురాలు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే షర్మిల రెడ్డి యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగాన్ని పరిశోధన నిమిత్తం సందర్శించారు. విభాగాధిపతి డాక్టర్ కె. మృత్యుంజయ రావు తో కలిసి ఆలయాల ఐకోనోగ్రఫీ, ఆలయ నిర్మాణాల గురించి చర్చించారు. చారిత్రక పరిశోధన ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల పెయింటింగ్‌ను, ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ కె మృత్యుంజయ రావు షర్మిల రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లలిత కళల శాఖ ఫ్యాకల్టీ చదలవాడ వెంకటేష్, చిన్న రాయుడు ఈరప్ప, వాసవి, చంటి , కె. రెడ్డి శేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు..

## నేడు హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో,కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో మండల, డివిజనల్ స్థాయిలో విజేతలైన ఫస్ట్ ఇయర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి. ఈ పోటీలు ఈనెల 23 వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కడపలో జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. నాగరాజు , డిఎల్ఏటిఓ రవి బాబు , డిఐఈఓ వెంకటేశ్వర్లు,క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాస్కర్, దిశా సూపర్వైజర్ ప్రసాద్ లు పాల్గొని పోటీలు నిర్వహి స్తారు. జిల్లా స్థాయిలో విజేతలైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కావలసి ఉంటుంది. ఈ పోటీలలో విజేతలందరికీ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నగదు బహుమతులు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.

## అవధూత వారణాసి రాములమ్మ 85 ఆరాధన మహోత్సవాలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం సావిశెట్టి పల్లి గ్రామంలో అవధూత వారణాసి రాము లమ్మ 85 వ ఆరాధన మహో త్సవాలను శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహ కుడు విశ్వనాథరావు తెలిపారు.. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. తద నంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు..

## నేడు విద్యుత్ అంతరాయం

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల సబ్ స్టేషన్ పరిధిలో 23.8.2025 వ తేదీ అనగా, శనివారం ఉదయం నుంచి ర్ డి యస్ యస్ వర్క్ జరుగుతున్న కారణంగా ఉదయం 9.00 గంటల నుండి 6.00 గంటల వరకు వెలిదండ్ల సబ్ స్టేషన్ నుండి 11 కెవి కర్ణ పాపయ్య పల్లి ఫీడర్ కు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున రైతులందరూ సహకరించాలని లింగాల మరియు వెలిదండ్ల విద్యుత్, ఏఈ.రమేష్ బాబు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్

చాపాడు మేజర్‌న్యూస్ : మైదుకూరు రూరల్ పరిధిలోని చాపాడు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఎస్.ఐ చిన్న పెద్దయ్య ను ఆదేశించారు.అనంతరం ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. వారంలోగా రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ లో సి.సి.టి.ఎన్.ఎస్ పనితీరును పరిశీలించారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి ఎస్.పి అడిగి తెలుసుకు



న్నారు. మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరసింహులు, ఏఎస్ఐ భాష, సిబ్బంది అభిరామ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## లక్కీడ్రా తీసి విజేతలను ప్రకటించిన ఎస్సై కొండారెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం మైదుకూరు రోడ్డులో హారిక గణేష్ విగ్రహాల తయారీ కేంద్రంలో ఆగస్టు 20 తేదీ లోపు వినాయక విగ్రహాలను బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికి యజమాని మునగాల రాజశేఖర్ కూపన్లు అందజేశారు. శుక్రవారం పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి చేతులమీదుగా లక్కీ డ్రా ను తీసి విజేతలను ప్రకటించారు. ఇందులో నరసాపురం గ్రామానికి చెందిన వారికి మొదటి బహుమతి 10000/- , పోరుమామిళ్ల ఎస్. టి కాలనీకి చెందినవారికి రెండవ బహుమతి 5000/-, మూడవ బహుమతి 3000/- అక్కివారిపల్లె గ్రామానికి చెందినవారు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు ప్రతి ఒక్కరికి 5 కేజీల వంతున ముగ్గురికి 15 కేజీల లడ్డును మార్కాపురం గ్రామానికి చెందిన వెంకట శివ స్పాన్సర్ చేశారు.

## బద్వేల్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి ఉత్సవాలపై సమీక్ష సమావేశం

బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్
డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్




బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి ఉత్సవాలపై సమీక్ష సమా వేసానిబద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్ డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయము నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్ మరియు డీఎస్పీ, మైదుకూరు రాజేంద్రప్రసాద్ వారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం బద్వేల్ నందు ఈనెల 27వ తేదీన జరగబోవు వినాయక చవితి పండుగకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను సూచనలను రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల ఉత్సవ కమిటీ మెంబర్లకి అలాగే పీస్ కమిటీ మెంబర్స్ కి సమావేశం నిర్వహించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది..

# ఇంజనీరింగ్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : ఇంజనీరింగ్ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎస్ గ్రిప్ ఖాది, గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర సంచాలకులు అన్నారు, శుక్రవారం కడప నగరంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటుచేసిన సెమినార్లో విద్యార్థిని విద్యార్థులు ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎం కింద వివిధ రకాల స్వయం ఉపాధి కోసం గ్రామీణ యువత సంక్షేమం కోసం చిన్నచిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకున్నందుకు అవకాశం ఉంటుందని తెలిపారు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ పై "సెమినార్ ఆఫ్ పీపుల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామన్నారు అందులో భాగంగా . ఈనెల 21 వ తేదీన వ్యాసరచన, చర్చాగోష్టి పోటీలను, మరియు సెమినార్ ఆఫ్ పీపుల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 250 మంది వరకు ఔత్సాహికులు పాల్గొన్నారు. వ్యాసరచన మరియు చర్చా గోష్టి లో పాల్గొన్న మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వీర సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను మా కళాశాలలో నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, ప్రతి ఒక్క ఇంజనీరింగ్ విద్యార్థి ప్రభుత్వం కల్పించే పథకాలను



సద్వినియోగం చేసుకొని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలియజేశారు. ఈ సదస్సు లో డాక్టర్. జి రాజ్యలక్ష్మి, ప్రాజెక్టు డైరెక్టర్, డి. ఆర్. డి. ఏ, చాంద్ భాషా, జనరల్ మేనేజర్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, జనార్ధనం, ఎల్. డి. ఎం. ఎం. అరీఫ్, డైరెక్టర్, ఆర్ ఎస్ ఇ టి ఐ ఎన్ కృష్ణయ్య, అసిస్టెంట్ డైరెక్టర్, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు ఆర్. ఎల్. మూర్తి అసిస్టెంట్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు,

## దాసరిపల్లె - ప్రొద్దుటూరు వయా దువ్వూరు ఆర్టీసీ బస్సు వేపించండి

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను కోరుతున్న
- దాసరిపల్లె, నీలాపురం, మూడింద్ల పల్లె, రాంసాయినగర్ గ్రామాల మహిళలు




దువ్వూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి స్త్రీ శక్తి పథకం ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కానీ దువ్వూరు మండల పరిధిలోని దాసరి పల్లె, నీలాపురం, మూడింద్లపల్లె, రామ్ సాయి నగర్ గ్రామాల మహిళలు తమ గ్రామాలకు అసలు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని నిత్యం ప్రతిరోజు ఆసుపత్రులకు మరియు వ్యక్తిగత అవసరాల నిమిత్తం నిత్యం వందలాది మంది ప్రొద్దుటూరుకు వెళ్లి వస్తుంటారు అని కానీ తాము బస్సు ఉచిత బస్సులలో ప్రయాణించుటకు అసలు బస్సు సౌకర్యమే లేదని ప్రమాదమని తెలిసినా కూడా ఆటోలలో ప్రైవేట్ బస్సులలో ప్రయాణించవలసి వస్తుందని వాపోయారు. కావున మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తమకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుం టున్నారు.కనీసం ఉదయం 9 గంటలకు మరియు సాయంత్రం ఐదు గంటలకు రెండు సింగల్స్ అయినా వేస్తే ఉపయోగకరంగా ఉంటుందని కోరుకుంటున్నారు.

## అన్నదానం మహాదానం రిమ్స్‌లో నిర్విరామంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం




కడప రిమ్స్ మేజర్‌న్యూస్ : "అన్నదానం సమదానం త్రిలోకేషు న విద్యతే" అనే పావన సంకల్పంతో, మాజీ ఎమ్మెల్యే కందుల శివానందరెడ్డి గారి జ్ఞాపకార్థంగా, కడప రిమ్స్ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం మరియు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కె.ఎస్.ఆర్.ఎం. విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి గారు మాట్లాడుతూ కడప జిల్లాలోని దూరప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చే రోగులు మరియు వారి సంరక్షకులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించి, సమయానికి వారికి ఆహారం అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.ప్రతీ వారం సగటున 1000 భోజన పొట్లాలు మరియు ప్రతి వ్యక్తికి 2 వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయి. ఇటీవల జరిగిన శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని, కందుల శివానందరెడ్డి గారి సతీమణి మరియు కందుల సంస్థ కరస్పాండెంట్ శ్రీమతి కందుల రాజేశ్వరి గారు స్వయంగా నిర్వహించారు.కందుల నానీ మాట్లాడుతూ, తమ తండ్రి 2020 నవంబర్‌లో మరణించారని, వారి స్మృతిగా 2024 నవంబర్ నుండి ఈ అన్నదాన కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఈ క్రమంలో, రిమ్స్‌లోని మార్చురీ వార్డు పక్కన గల మెంటల్ రీహాబిలిటేషన్ సెంటర్‌లో ఉన్న 70 మందికి అదనంగా భోజన ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. ఈ పుణ్యకార్యంలో కె.ఎస్.ఆర్.ఎం. విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటూ, ప్రతి వారం భోజన ప్యాకెట్లను ప్యాక్ చేయడం మరియు పంపిణీ సమయంలో సహకరిస్తున్నారు.

## పోలీస్ కళా బృందం ద్వారా మురా కక్షల పై ప్రజలకు అవగాహన



చెన్నూరు మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ వారి ఆదేశాలు మేరకు చెన్నూరు సిఐ ఎం.కృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో చెన్నూరు టౌన్ పాత బస్టాండ్ లో కడప పోలీస్ కళా జాగృతి బృందం వారిచే ప్రస్తుత సమాజంలో జరుగు సైబర్ నేరాలు,మురా కక్షలు వలన జరిగే నష్టాలు నుండి ఎలా బయటపడాలి అనే విషయాల గురించి మేలుకొలుపు అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మురా కక్షల ద్వారా కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణారెడ్డి, ఫ్యాక్షన్ జోన్ ఎస్సై సుబ్రహ్మణ్యం,కళా జాగృతి బృందం,చెన్నూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోవర్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి జిల్లా ప్రధాన కార్య దర్శి జయకుమార్ శుక్రవారం లా కాలేజీ లో ఆయనను కలిసి దుశ్యాలువా కప్పి, పుష్ప గుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బ రాయుడు, ఆనందరావు, ప్రణవతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 25న జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### ఎస్.ఎఫ్.ఐ. జిల్లా. ప్రధాన. కార్యదర్శి వీరపోగు రవి.




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ.. ఆగస్టు 25న విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ముఖంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఆగస్టు 25 జరగనున్న ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా కడప కలెక్టర్ ఆఫీస్ వరకు జరగనున్న భారీ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరు తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తు న్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు.

# వై వీ.యూలో విద్యార్థుల కోసం హెల్ప్ లైన్ సెంటర్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** వై.వీ.యూ తో పాటూ జిల్లాలోని డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందే విద్యార్థుల కోసం హెల్ప్ లైన్ సెంటర్ ను ప్రారంభించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ టి లక్ష్మీప్రసాద్ తెలిపారు.ఆన్లైన్ అడ్మిషన్ మాడ్యూల్ ఫర్ డిగ్రీ కాలేజెస ( ఓ ఎ యం డి సి) సైట్ లోకి వెళ్ళి ప్రతి విద్యార్థి డిగ్రీ లో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని వారి సౌకర్యార్థం ఉచితంగా సహాయ కేంద్రం పనిచేస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.వై.వీ.యూ.. క్యాంపస్ లోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో పలు కోర్సులలో ప్రవేశానికి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమ య్యాయని తెలిపారు. నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సు, నాలుగేళ్ల హానర్స్ కోర్సులు బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ ఫిజిక్స్, బీఎస్సీ కెమిస్ట్రీ, అలానే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులైన బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, అప్లైడ్ జియాలజీ కోర్సులలో ప్రవేశానికి ఇక్కడే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని చెప్పారు. సందేహాలకు వై.వీ.యూ. డీ.వో.యే. డైరెక్టర్ 9441032737 సెల్ నంబరును సంప్రదించాలని సూచించారు.

# ఎన్.డి.ఎ. ప్రభుత్వాం తొలగించిన అర్హులైన పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం కేంద్రంలోని, సిపిఎం మండల కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ , బ్రహ్మంగారి మఠం మండల సిపిఎం కార్యదర్శి జి.సునీల్ కుమార్. సమావేశం నిర్వహిం చారు ఈ సమావేశానికి వచ్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని టీడీపీ, జనసేన,బిజెపి సంకీర్ణ ఎన్డీఏ ప్రభుత్వం అర్హులైన, విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల పెన్షన్లు తగ్గించాలని వివిధ జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ప్రజావిరుద్ధ చర్య అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల, శ్రామికులు మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తామని ఒకవైపు నమ్మ పలుకుతూ వాస్తవంగా ఆచరణలో సంపన్నులు మరియు కార్పొరేట్ల, ఇండస్ట్రీల అధిపతుల ప్రయోజనాల కోసం క్విట్ ప్రోకో అంతర్గత పాలసీని అమలు చేస్తోందని విమర్శించారు. వికలాంగుల పెన్షన్లుకు కోత విధించడం క్రూరమైన చర్య అని దానిని తక్షణం ఉపసంహరిం చుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లు ఎవరి దయాదాక్షిన్యాలతో వచ్చినవి కావని, పోరాటాల, ఉద్యమల కృషితో విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులు సంపాదించుకున్న కనీస హక్కులు అని తెలిపారు. పోరాట. పేదల సబ్సిడీలను తగ్గిస్తూ, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ లాబీలు, కార్పొరేట్ మిత్రులకు రాయితీలు అందించడం. పన్నుల మినహాయింపులు, పెద్ద పారిశ్రామికవేత్తలకు ఉచిత సదుపాయాలు ఇవ్వడం "ఆర్థిక నియంత్రణ" పేరిట పేదలపై చేస్తున్న కుట్రపూరిత దాడిగా పేర్కొన్నారు.విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలతో కలిసి సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కొలువుతీరి ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బుడ్డెనబోయిన హరి, యర్రంపల్లి అజయ్, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

# ఈనెల 28న కడపలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం

## విలేకరుల సమావేశంలో సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్




**కడప సిటీ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఆగష్టు 28న నిర్వహించనున్న విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినంను అంతా జయప్రదం చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కడప నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2000 ఆగస్టు 28వ తేదీన విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అమర వీరులయ్యారని ఆయన తెలిపారు.వీరి స్ఫూర్తితో ఈనెల 28వ తేదీన కడపలో అమరవీరుల ప్రతిజ్ఞ దినంగా చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపుబోమని హామీలు ఇచ్చి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. భారాలు మోపుబోమని, స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పి అదే విధానాలను అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ భారాల కారణంగా సామాన్య ప్రజానికం నుండి అత్యధికమంది ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేసిందన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల ఇప్పటికే భారాలు పెరిగాయని, రానున్న కాలంలో ఈ భారం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.అందులో భాగంగా విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జరిగే విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో, పార్టీ నాయకుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులపై దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపల్ ఇందిరాను లెక్చరర్ సాయిరాంరెడ్డిలను సస్పెండ్ చేయాలి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పిడియస్ యు,పిఎస్ యు,ఏఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ జూనియర్ కళాశాల ఆర్జెడి కార్యాలయం వద్ద ఆందోళన ఇంటర్ బోర్డు జూనియర్ కళాశాల కమిషనర్ డాక్టర్ కృతికా శు క్లా విచారణ జరపమని ఆదేశించిన కూడా స్పందించని కళాశాల ఆర్జెడి సురేష్ బాబు ఆ కళాశాల సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ ను చెప్పుతో కొట్టిన ప్రిన్సిపాల్ ఇందిరానా సస్పెండ్ చేయాలని కోరుతూ పిడి ఎస్ యు,పిఎస్ యు, ఏఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ జూనియర్ కళాశాల ఆర్జెడి కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అంకన్న, సుబ్బరాయుడు, ఓబయ్యలు మాట్లాడుతూ పెండ్లిమర్రి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదు అనే నేపంతో లెక్చరర్ సాయిరాంరెడ్డితో కలిసి దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపల్ ఇందిరా,సాయిరాంరెడ్డిలు ఘటన వీడియో రూపంలో కూడా వైరల్ అయ్యి 17 రోజులు కావస్తున్న స్వయాన ఇంటర్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా ఆదేశించిన ఇంటర్ జూనియర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబు,డివిఈఓ వెంకటేశ్వర్లు విచారణ జరపకుండా నిర్లక్ష్యం వహిస్తూ వారికే వత్తాసు పలుకుతున్నారని నిమ్మకు నీరుతున్నట్లు ఉన్నారని విమర్శించారు. గురువారం సాయంత్రం పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా,అక్కడ పనిచేసే సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ ను కూడా చెప్పుతో కొట్టిన ఘటన చోటు చేసుకుందని,ఇంటర్ అధికారులకు తెలిసిన ప్రిన్సిపాల్ కే వాత్తసు పలకడం విడ్డూరమన్నారు.ఈ వ్యవహారంలో లెక్చరర్స్ అసోసి యేషన్, ప్రిన్సిపాల్ అసోసియేషన్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిసినా కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్పందించి విద్యార్థులను స్వయంగా విచారించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.

# మొక్కలు పెంచుదాం భావితరాలకు బాసటగా నిలుద్దాం

## ప్రిన్సిపల్ వి.నిర్మల



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలోని ఎం జె పి ఏ పి బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వి.నిర్మల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఎస్ నసీ రున్నిసా బేగంల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా లెక్కలవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నరసింహులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పర్యావరణ మిత్ర ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి అందజేసిన 100 దురంతాలు మొక్కలను బహుమతిగా అందించారు. వాటిని నూరు మంది విద్యార్థులు చేత ఒకే సమయంలో పాఠశాల ఆవరణంలో నాటించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.నరసింహులు ప్రిన్సిపల్ వి నిర్మల లు మాట్లాడుతూ సృష్టిలోని సమస్త జీవరాశి మనుగడకు ఆధార భూతమైన జీవనాధారమైన మొక్కలను పెంచడం మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, పండుగల రోజులు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాల సందర్భాలలో విధిగా ఒక మొక్కను నాటి సంరక్షించ వలసినదిగా తెలియజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరిఢవిల్లిన నేటి ఆధునిక యుగంలో గ్లోబల్ వార్మింగ్ చేత పర్యావరణానికి వాటిల్లిన పెను ముప్పు నుండి భావితరాల మన వారసుల మనుగడను ప్రశ్నార్థకం కానివ్వకుండా ప్రజలందరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్జల వెంకటేశ్వర రెడ్డి అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఎస్ నసీరా బేగం వార్డెన్ అనురాధ వ్యాయామ ఉపాధ్యాయురాలు పి శైలజ స్టాఫ్ నర్స్ కే సౌమ్య రాణి ఉపాధ్యాయినీలు ఎస్ వసంతకుమారి ఎం ఉషారాణి దస్తగిరమ్మ పి సుధా శ్రీ చైతన్య తదితరులు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అనుమానిత ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో నిఘ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన డ్రోన్లను వినియో గిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లాలోని ఆయా సబ్ డివిజన్ల డి.ఎస్.పి ల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి సేవించే, విక్రయించే అవకాశమున్న ప్రాంతాలు, ప్రదేశాలలో అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వ్యక్తులకై ఆరా తీశారు. కిరానా షాపులు, గోడౌన్ లు, పాడుబడ్డ క్వార్టర్ లు, భవ నాలలో గంజాయి సేవించే, విక్రయించే వారి కోసం సిబ్బందితో అణు వణువూ అన్వేషిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. అనుమానాస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే క్షుణ్ణంగా విచారిస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి రవాణా, వినియోగం, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరించారు. ప్రజలు గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఇవ్వాలని సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు,

## డీఎస్సీ అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకుని రావాలి

**కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్) :** మెగా డిఎస్సీ2025 అభ్యర్థులకు సూచనలు. త్వరలో జరుగబోయే ఉపాధ్యాయుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డి.య స్.సి.-2 025 అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫి కేట్స్ పరిశీలన కడప నగరంలోని బాలాజీనగర్ నందు గల య స్.వి.ఇంజనీరింగ్ కళాశాల యందు నిర్వహించుటకు అధికారులు నిర్ణయించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా ఎస్ షంసుద్దీన్ ఒక ప్రకటనలో తెలి పారు సమాచా రం అందుకున్న అభ్యర్థులు టీమ్ ల వారీగా పరిశీ లన నిమిత్తం యస్. వి.ఇంజ నీరిం గ్ కళాశాలలో హాజరుకావాల న్నారు.అభ్యర్థులు సంబందిత వెబ్సైటు ద్వారా ఇంటిమేషన్ లెటరును డౌన్లోడు చేసుకొని అభ్యర్థులు సంబందిత ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో పాటు 5 పాస్ పోర్టు ఫోటోలతో పరిశీలనకు హాజరుకావడానికి ముందే తప్ప నిసరిగా సర్టిఫికేట్లను వెబ్సైటులో అప్లోడు చేసుకొని పరిశీలన సమ యం లో సంబదిత పత్రాలన్ని (అటెస్టెడ్ 3 సెట్స్) ఒక ఫోల్డర్ నందు బద్రపరిచి ఫోల్డర్ పైన హాల్ టికెట్ నెం. పేరు వ్రాసి సమర్పించా లన్నారు.ఈ కార్యక్ర మానికి సంబం దించి జిల్లా విద్యా శాఖ, రెవిన్యూ అధికారులు, దాదా పుగా 68 మంది 17 టీములు వెరిఫికేషన్ సభ్యులతో పాటు 30 మంది వాలంటీర్లు అందుబాటులో ఉండి పరిశీలనకు సిద్ధమవు తున్నారని తెలిపారు.అభ్యర్థులు వయస్సు అర్హతలకు సంబందించిన అన్ని రకముల సర్టిఫికేట్స్ తో పాటు అవసరమైన ఒరిజినల్ పత్రాలను వెంట తెచ్చుకొని రావాలని సూచించారు

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందనిశక్తి టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ పేర్కొ న్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి శుక్రవారం కడప నగరంలోని ఎర్రముక్కపల్లిలో ఉన్న చౌడేశ్వరి స్కూల్, తారకరామా నగర్ లోని మధుసూదన్ రెడ్డి స్కూల్ లో విద్యార్థులకు 'శక్తి' టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఐ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు, బాలికల రక్షణకు కల్పించబడుతున్న మహిళా రక్షణ చట్టాలను గురించి వివరించి వారిని చైతన్యవంతులను చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ ఉత్సవాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలి

### బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ ఉత్సవాలను నిర్వాహకులు శాంతియుతంగా ఆనందో త్సాహాల నడుమ నిర్వహించుకోవాలిఅని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా జరగబోవు వినాయక ప్రతిమలు మరియు నిమజ్జనం కార్యక్రమాలను ప్రశాంత వాతావరణం లో శాంతియుతంగా ఆనందోత్సాహాలతో బద్వేల్ మున్సిపాలిటీ మరియు గ్రామాల పరిధిలోని ప్రజలందరూ జరుపుకోవాలని వినాయక బద్వేల్ ఉత్సవ కమిటీనిర్వాహ కులకు సమీక్ష సమావేశం సందర్భంగా బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ లింగప్ప బద్వేల్ టౌన్ లో ఉన్నటువంటి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పీస్ కమిటీ సభ్యులతో బద్వేల్ పోలీస్ స్టేషన్ నందు ఈరోజు సాయంత్రం సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో పీస్ కమిటీ లోని సభ్యులు కూడా పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి వారి సలహాలను తెలిపినారు అదేవిధంగా సిఐ గారు మరియు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యనారాయణ పీస్ కమిటీ సభ్యులతో చర్చించి అందరి సహకారంతో వినాయక పండుగ ఉత్సవాలను కనుల పండుగ గా శాంతియుతంగా మతసామరస్యంతో ముందు జాగ్రత్తలు తీసుకొని జరుపుకోవాల్సిందిగా బద్వేల్ పట్టణ ప్రజలను కోరినారు ఈ సందర్భంగా వినాయక ప్రతిమలను ప్రతిష్టించే కమిటీ సభ్యులను మరియు వార్డు పెద్దలకు తగిన సూచనలు చేసినారు వినాయక ప్రతిమలను ప్రతిష్టించే ప్రతి ఒక్క కమిటీ వారు కూడా అవసరమైనటువంటి అన్ని రకాల అనుమతులను సంబంధిత ప్రభుత్వ విభాగాల నుండి పొందాలని అలాకాకుండా అనుమతులు లేకుండా వినాయక ప్రతిమలను ప్రతిష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాబట్టి ప్రజలందరూ పోలీసులకు సహకరించి పండుగను ఎలాంటి అవాంతరాలు లేకుండా సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ మరియు ఫ్లీజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు టార్గెట్గా చేసి పింఛను తొలగించడం దుర్మార్గమైన చర్య

## హనుమను గుత్తి గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి

## అర్హత ఉన్న పింఛను తొలగించారని మాజీ ఎమ్మెల్యే వద్ద వాపోయిన దివ్యాంగురాలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడగానే దివ్యాంగులను లక్ష్యంగా చేసుకొని అర్హతలు ఉన్న ... వారికి వస్తున్న పెన్షన్లను తొలగించటం దుర్మార్గమైన చర్యని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం సాయంత్రం ఎర్రగుంట్ల మండల పరిధిలోని హనుమను గుత్తి గ్రామంలో ఆయన పర్యటించి పలువురుని పరామర్శించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఓ దివ్యాంగురాలు వచ్చి పింఛన్ తొలగించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఎదుట వాపోయింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం గడిచిన తరుణంలో రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ కేటగిరీలకు సంబంధించిన పెన్షన్లతో పాటు దివ్యాంగుల పెన్షన్లు కూడా తొలగించడం దారుణమని, తల్లి, తండ్రి లేక అనాధలుగా పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. ఇలాంటి దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించి దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ వికలాంగులు, దివ్యాంగులు పెన్షన్లు ఇప్పుడిప్పుడే ఇచ్చినవి కావాని గత 15 సంవత్సరాల నుండి ఈ పెన్షన్లు పొందుతున్నారని అలాంటిది ఇప్పుడే వారి పెన్షన్లు తొలగించడం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల కు 50 సంవత్సరాలకు పెన్షన్ అమలుపై కూటమి ప్రభుత్వం ఊసే లేదు..

కూటమి ప్రభుత్వం ఏర్పడితే ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలకు 50 సంవత్సరాలకి పెన్షన్ వర్తించే విధంగా కృషి చేస్తామని ఎన్నికల హామీలు చెప్పింది ఇంతవరకు ఆ హామీని ఈ కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు... ప్రభుత్వం కొత్త పెన్షన్లు దేవుడెరుగు కానీ ఉన్న పెన్షన్లు ఊడగొట్టడం జరిగిందని ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. దీనిపై పలుచోట్ల నిరసనలకు దివ్యాంగులు దిగడం వారి బాధను వ్యక్తపరచడంతో సగటు మానవునికి కూడా బాధ కలగడం జరిగిందని తెలిపారు. అలాంటిది ఈ విషయమై ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. దివ్యాంగులకు గత ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా పెన్షన్లు అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పింఛన్ జీవనాధారంగా భావించే కొంతమంది వృద్ధులు పెన్షన్లు ఆగిపోవడంతో ఆందోళనలకు గురై మరణించిన పరిస్థితి కూడా రాష్ట్రంలో ఏర్పడిందని ఇలా కూటమి ప్రభుత్వం వికలాంగులపై దివ్యాంగులపై కక్ష సాధింపు చర్యలు మానుకుని వారికి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## వాహనాల తనిఖీలో సి ఐ చల్లని దొర



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు ప్రాంతంలో శుక్రవారం నాడు జరిపిన వాహన తనిఖీలలో భాగంగా హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ ధరించడం మరియు రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే 13 వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేని వారికి దాదాపు 13,455 రూపాయలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

# కేశవ మృతి దురదృష్టకరం

**వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి.**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** రాజంపేట అన్నమాచార్య పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న కేశవ మృతి చెందడం దురదృష్టకరమని బద్వేల్ నియోజక వర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి తెలిపారు. పోరుమామిళ్ల పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పినరౌతు చెన్నయ్య కుమారుడు కేశవ సరదాగా ఈతకు వెళ్లి దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై మరణించడం చాలా బాధాకరమైన విషయం. దురదృష్టమైన సంఘటనతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేశవ మృతదేహానికి విశ్వనాథ్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వైఎస్ ఆర్సిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 30 న విజయవాడలో సంచార, అర్ధసంచార జాతుల విముక్తి దినోత్సవం

**బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్**



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 30 తేదీన విజయవాడలో నిర్వహించే సంచార, అర్థ సంచార జాతుల విముక్తి దినోత్సవం సభకు పెద్ద ఎత్తున జిల్లా నుంచి తరలి రావాలని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కడపలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి సూచనల మేరకు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరంగాల గోపి శ్రీనివాసులు ఆదేశాల మేరకు విజయవాడకు పెద్ద ఎత్తున సంచార జాతులు తరలిరావాలని కోరారు. సంచార,అర్ధసంచార జాతులకు తొలి నుంచి భారతీయ జనతా పార్టీ అండగా ఉందని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో సంచార,అర్థ సంచార జాతులకు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ సభలో వివరించడం జరుగుతుందన్నారు. ఈ సభకు పలువురు బిజెపి నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, సంచార, అర్ధ సంచార నాయకులు హాజరు అవుతారని ఆయన తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారు అందిస్తున్న పథకాలను సంచార, అర్ధసంచార జాతులు సద్వినియోగం చేసుకున్న అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి బాయి,కడప డి.ఎన్.టి కన్వీనర్ దొమ్మర శ్రీనివాసులు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల రామకృష్ణ పాల్గొన్నారు

# రక్తదానం మహా పుణ్యకార్యం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం అభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మంచాల శ్యామ్, (వైయస్సార్సీపి విద్యార్థి విభాగం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి) ఆదిలక్ష్మి (69) అనే మహిళ కు డయాలసిస్ పేషంట్ ఆమెకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు చాలా తక్కువ ఆవశ్యకత ఉన్నాయని తెలిపారు.. కావున 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.. రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్యకరంగా ఉంటామని ఆయన తెలియజేశారు.

# గండిక్షేత్రం నది తీరాన విద్యుత్ టవర్లు తొలగించాలి

**గండిక్షేత్రం పరిరక్షణ సమితి అధ్యక్షుడు సింగారెడ్డి రామచంద్రారెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గండి క్షేత్రంలోని పాపాగ్ని నది తీరాన ఉన్న హైటెన్షన్ విద్యుత్ టవర్లు తొలగిం చాలని గండిక్షేత్రం పరిరక్షణ సమితి అధ్యక్షుడు సింగారెడ్డి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన, ఎంతో సుందరమైన గండిక్షేత్రం కాల్యుషమైనట్లు తెలిపారు. గండిలోని రెండు కొండల మధ్య బంగారు తోరణం కనిపించినట్లు కడప గెజెట్ లో కూడా ఉందన్నారు. సాక్షాత్ శ్రీరామచంద్రమూర్తి గండి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని చెక్కినట్లు పురాణాలు చెబుతున్నాయన్నారు. అన్ని మతస్తులు స్వామి భక్తులే అన్నారు. స్వామి వారిని దర్శించుకుని వేలాది మంది భక్తులు నది తీర ప్రాంతంలో సేద తీరుతారన్నారు. అలాంటి ఆధ్యాత్మిక ప్రాంతంలో హైటెన్షన్ విద్యుత్ తీగలను ఇష్టమైన రీతిలో వేశారని ఆరోపించారు. ఏదైనా ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ తీగలు కింద పడితే కొన్ని కిలోమీటర్ల వరకు ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే వీటి వల్ల భక్తులకు అనేక సమస్యలు ఉన్నాయని, బిజెపిలో ఉన్నపుడు పలుమార్లు హైటెన్షన్ విద్యుత్ టవర్లు తొలగించాలని కోరామన్నారు. ఆ పార్టీలో ఉండి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదని తనతో వాదించిన విషయాన్ని వ్యక్త పరిచారు. బిజెపి నుంచి బయటికి రావడానికి ఇదోక కారణమన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి హైటెన్షన్ విద్యుత్ టవర్లను తొలగించాలని, లేదంటే ఉద్యమం చేపడతామన్నారు. గండిక్షేత్రంలోని నది తీరాన ఉన్న హైటెన్షన్ విద్యుత్ టవర్లను తానే తొలగిస్తామని హెచ్చరించారు.

# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు

**ఫర్టిలైజర్స్ డీలర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**యూరియా ఎం ఆర్ పి ధరకే విక్రయించాలి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** జిల్లాలో కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రవేట్ ఫర్టిలైజర్స్ డీలర్స్ ను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్లోని బోర్డు హాల్లో వ్యవసాయ అధికారులు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ప్రవేట్ ఫర్టిలైజర్స్ డీలర్స్ లతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ ఫర్టిలైజర్స్ వ్యాపారులు కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే చర్యలు కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలోని దాదాపు 430 ప్రైవేట్ ఫర్టిలైజర్స్ షాపుల వద్ద యూరియా ఎరువుల ఎమ్మార్పీ రేట్ల తో కూడిన బ్యానర్లను ఏర్పాటు చేయాలన్నారు.రైతులు ఎరువులకోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, జిల్లావ్యాప్తంగా యూరియా ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3700 యూరియా అందుబాటులో ఉందని గతంతో పోలిస్తే 20 శాతం అధిక నిలువలు ఉన్నాయని తెలిపారు.వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయిస్తే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. వ్యాపారులు ఎంఆర్పి ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రేపటినుండి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రవేట్ ఫర్టిలైజర్స్ వ్యాపారులు యూరియాతోపాటు నానో కాంప్లెక్స్ ఎరువులు వంటి వాటిని జత చేసి విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులకు సరిపోయే యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.అక్రమంగా యూరియాను వినియోగిస్తున్నా, అధిక ధరలకు విక్రయిస్తున్నా, సంబంధిత సమాచారం కోసం జిల్లా వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చున్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు : 8331057300, 9491940106, 8919081933 ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జీడీ చంద్ర నాయక్,జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రవేట్ ఫర్టిలైజర్స్ డీలర్లు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# గుండె లోతుల్లోంచి పుట్టుకొచ్చిన కవిత్వం.. "కమనీయ కవితలు".!

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



కడప టౌన్, మేజర్ న్యూస్: తన చుట్టూ ఉన్న సామాజిక స్థితి గతులను చూసి పరవశంతో,ఆనందంతో,విషాదంతో, దుఃఖంతో గుండె లోతుల్లోంచి పుట్టుకొచ్చిన కవిత్వమే లావణ్య' రాసిన ' కమనీయ కవితల'ని, ఈ కవితలు ఆమె నిషిత పరిశీలనా దృష్టికి నిదర్శనమని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శుక్రవారం వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారి ఆధ్వర్యంలో జీవి లావణ్య కవిత్వీకరించిన 'కమనీయ కవితలు' కవితా సంపుటిని ఆవిష్కరించారు. సాయి వంశీకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో తన ముందు కదలాడిన అపురూప దృశ్యాలను, ఆనందమయ సన్నివేశాలను, అస్తవ్యస్త సంఘటనలను లావణ్య అద్భుతమైన రీతిలో చిత్రించారన్నారు. ముఖ్య అతిథి షేక్ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ లావణ్య సున్నితమైన భావాలను కూడా మధురమైన శైలిలో చక్కగా ఆవిష్కరించారని తెలిపారు. డాక్టర్ జి వి సాయిప్రసాద్ సమీక్షిస్తూ ఏ కవిత్వమైన సమాజ హితం కావాలని, అప్పుడే అది గొప్ప కవిత్వంగా రాణిస్తుందని అన్నారు. విశిష్ట అతిథి డాక్టర్ పుత్తా బాలిరెడ్డి మాట్లాడుతూ లావణ్య గతంలో'మానసవీణ మనోగత రాగములు' అనే కవిత్వ సంపుటిని రాసి ప్రచురించారని, అప్పుడప్పుడు ఆమె మనసులో నుండి ఉత్పన్నమైన ఆలోచనలనే కవితలుగా రాశారన్నారు. మరో విశిష్ట అతిథి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కవిత్వం అంటే క్లిష్టతరంగా ఉండకూడదని, అది సామాన్యునికి అర్థమయ్యే తీరులో ఉండాలని, ఈ లక్షణాలన్నీ లావణ్య కవిత్వంలో ఉన్నాయన్నారు. ఆత్మీయ అతిథి కవి డాక్టర్ బి సలీం భాష' కమనీయ కవితలు :పుస్తకంపై చక్కని కవిత రాసి, ఆలపించి ప్రేక్షకుల్ని అలరించారు. మరో ఆత్మీయ అతిథి లయన్ కే చిన్నపరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజానికి ఉపయోగపడే విధంగా చక్కని కవిత్వాన్ని రాసిన లావణ్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ తవ్వా వెంకటయ్య,డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, రమేష్, హరి భూషణ్, రామాంజనేయులు రాజారెడ్డి,రచయిత బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.